# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

మన ఊరు-మన చరిత్ర

MY VILLAGE : Neelipalli MANDAL : Maldakal DISTRICT : Jogulamba Gadwal.

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

SUBMITTED BY:

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| | Sindhura | | BSC.MZC |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SUPERVISOR :
N. HARINATH

Sri. J. Bikya Naik :
(College Coordinator)

Sri. M H Nagabhushanam
(Dist Coordinator)

Principal
Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

# MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL

## JOGULAMBA GADWAL DIST

# మన ఊరు-మన చరిత్ర

STUDENT STUDY PROJECT

2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

ON

MY VILLAGE: Neelipally

MANDAL: Maldakal

DISTRICT: Jogulamba Gadwal.

SUBMITTED BY

NAME OF THE STUDENT: Sindhura

HALL-TICKET NO: 20033024457013

PROGRAM: మన ఊరు - మన చరిత్ర

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేలపల్లి గ్రామం మా స్వగ్రామం. చుట్టూ పచ్చటి పైర్లతో పంట పొలాలతో ఎంతో అందంగా ఆహ్లాద పరిచే ప్రకృతితో ఎంతో స్వచ్ఛమైన గాలితో ఎంతో రమణీయంగా కనబడుతుంది.

మా ఊరిలో మా కుటుంబసభ్యులు అంతా ఒకే ఇంట్లో కలిసి మెలిసి ఉంటాము. మా ఊరిలో ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో సంవత్సరాల నుండి మాకు ఎన్నో సౌకర్యాలు ఉండేవి కావు. ఒకప్పుడు మా ఊరిలో కనీస అవసరాలు కూడా ఉండేవి కాదు. ముఖ్యంగా రోడ్లు, బడులు, నీరు మొదలయినవి సరిగా ఉండేవి కాదు అని మా తాతగారు చెప్పారు.

ఎప్పుడు అయితే మనకు కొత్త ప్రభుత్వం వచ్చిందో అప్పుడు మా ఊరి సర్పంచ్ బాధ్యతలు తీసుకొని మా ఊరి పరిసరాలను అభివృద్ధి చేసాడు. ఒకప్పుడు మా ఊరిలో తిరగడానికి మంచి రోడ్లు ఉండేవి కాదు. ఒక వేళ వర్షం పడితే అంతా



## 1. భౌగోళిక నైసర్గిక స్వరూపం

### i. జల వనరులు:

మా గ్రామంలో పంట పొలాలు పండించడానికి. సాగునీటి త్రాగునీటి జలవనరులు ఎన్నో ఉన్నాయి. మా ఊరిలో ఒక వాగు ఉంటుంది. దాని పేరు నక్కలవాగు. అది మా నెలిపల్లి గ్రామానికి దక్షిణ దిక్కులో ఉంటుంది. మా ఊరిలో ఏళ్లు లేవు. మా ఊరిలో ఒక కాలువ ఉంటుంది. దాని పేరు "రేలంపాడు" కాలువ అది ఊరిచుట్టూ ప్రవహిస్తుంది.

* మా ఊరిలో రెండు కుంటలు ఉన్నాయి. అవి
  1. పడమర సంధ్యకుంట
  2. ఉత్తర గంగసాని కుంట
* మా ఊరిలో మొత్తం 20 బావులు
  50 బోరు బావులు
  ఉన్నాయి.

మా ఊరి పంట పొలాలను సాగు చేయడానికి త్రాగడానికి మొదలైన అవసరాలను తీర్చుకోవడానికి జల వనరులు ఉపయోగపడ్డాయి.

ii) వనరులు:

* మా ఊరి చుట్టు పక్కల గాని మా ఊర్లో గాని ఎటువంటి కొండలు లేవు.

* మా ఊరిలో రెండు గుట్టలు ఉన్నాయి
  - ఉ ① ఉత్తరాన – పాలర్పాయి తిప్ప
  - ప ② పడమరన ఒక గుట్ట ఉంటుంది.

* మా గ్రామంలో గాని చుట్టు పక్కలో గాని ఎటువంటి అడవులు లేవు.

* మా ఊరిలో దాదాపు అన్ని వ్యవసాయ యోగ్యమయిన భూములే ఉన్నాయి. సారవంతం అయిన నేల, వ్యవసాయానికి ఉపయోగపడే భూమి మా గ్రామంలో ఉంది. మా ఊరి చుట్టు పక్కల ఉన్న ఎలాంబరు గ్రామ శివార్లలో ఉపయోగపడే భూములు ఉండేవి.

* ఒకప్పుడు మా ఊరిలో అన్ని పూరి గుడిసెలు అన్ని చిన్న చిన్న ఇళ్ళు ఉండేవి కాని ఇప్పుడు మానవ జీవన విధానంలో ఎన్నో మార్పులు ఏ వచ్చాయి. ఆ మార్పులు అనుగుణంగా మా గ్రామ ప్రజల నివాస స్థలంలో కూడా మార్పులు

వచ్చాయి. ఒకప్పుడు ఊరి మధ్యలో ఇళ్ళు కట్టుకొని ఉండేవారు. కానీ ఇప్పుడు ఎవరికి నచ్చిన చోట వారు స్థలం కొని ఒక్కరు ఇళ్ళు, ఫ్లాట్లు కట్టుకుంటున్నారు.

2. చారిత్రక అంశాలు:

మా గ్రామం పేరు నేలపల్లి. ఇది 150 సంవత్సరాల ముందు ఏర్పడింది. ఎల్కూరు సంవత్సరాల ముందు ఏర్పడింది మా శివార్లలో తూర్పు దిశగా నేలపల్లి గ్రామం ఎంతో అందంగా రమణీయంగా ప్రకృతి అందాలు మా గ్రామ పొలిమేర నుండే స్వాగతం పలుకుతాయి.

ఎన్నో సంవత్సరాల క్రింద ఏర్పడిన మా గ్రామం ఎన్నో తరాలను వారి వారసులను చూసింది, తరువాత వచ్చే వారి చూస్తుంది మా గ్రామానికి ఆ పేరు నేలపల్లి అని పేరు రావడానికి ఎటువంటి కారణాలు లేవు.

ఇక మార్పుల విషయానికి వస్తే మా గ్రామంలో కాలానుగుణంగా అయిన మార్పులు చాలా వచ్చాయి.

అందులో ముఖ్యమైనది ఏమనగా గ్రామ పంచాయతీ
150 సంవత్సరాల ముందు గ్రామం ఏర్పడినా
మా ఊరికి గ్రామపంచాయతీ లేదు. అది 25
సంవత్సరాల క్రితం ఏర్పడింది. ఇదివరకు అది
ఎలాట్లలో ఉంది.



ఒకప్పుడు మా ఊరిలో రోడ్డు
సౌకర్యం అంత మెరుగ్గా ఉండేది కాదు. కాని
గ్రామ పంచాయితీ ఏర్పడ్డాక అక్కడ పంచాయితీ
పెద్దలు అందరు కలిసి ఊరి అభివృద్ధికి ఎన్నో
ఆలోచనలు చేసి ఎంతో శ్రమ పడ్డారు. ఇప్పుడు
మా ఊరిలో రోడ్డు సౌకర్యాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయి
వీధి దీపాలు, బోరు బావులు, విద్యుత్ 2050 ఎన్నో.

* మా ఊరిలో క్రైస్తవుల కొరకు ఒక చర్చి, మరియు హిందువుల కొరకు ఒక ఆంజనేయ స్వామి దేవాలయం మరియు రెండు శివాలయాలు ఉన్నాయి. ఇంకా ఊరి శివార్లలో మారెమ్మ, పెద్దమ్మ ఆలయాలు ఉన్నాయి. దీని కథను మా ఊరిలో ఎన్నో విధాలుగా చెప్పుకుంటారు.

* మా గ్రామం ఎప్పుడు నప్పటికి నుండి శాసనాలు లేవు.

* ఒకప్పుడు ఎక్కువగా పశువులు, ఆవులు, ఎద్దులు, గొర్రెలు, బర్రెలు మొదలయిన వాటిని పెంచుకునేవారు కాబట్టి అప్పుడు వాటికి జబ్బులు ఎక్కువగా ఉండేవి కాని వాటి వల్ల రోగాలు, దోమలు ముసురుకొని ఎన్నో రోగాలు వచ్చేవి. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్ వలన ఇలాంటి జబ్బులు కనుమరుగయ్యాయి.

* ఒకప్పుడు పాత నిర్మాణాలు అవశేషాలు ఉండేవి కాని అవి నా చిన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలలో భాగంలో ఆ నిర్మాణాలను తొలగించారు.

గ్రామ ప్రజల జీవన విధానం:

* మా గ్రామంలో ఉన్నవి అన్ని సాగు చేయడానికి ఉపయోగ పడే భూములు కాబట్టి మా గ్రామంలో ప్రజలు అంతా వ్యవసాయం పైనే ఆధారపడేవారు ఉదయం లేవగానే ఇంట్లో వారి పనులు పూర్తి చేసుకొని పొలం పనులకు వెళ్ళే వారు.



ఊరిలో పొలాలు లేనివారు సెంట్రింగ్, కూరగాయలు, వీధి వ్యాపారాలు, నులక మంచం తాళ్ళను చేయడం మొదలైన పనులను చేస్తూ వారి జీవితాన్ని వారు నడు

## సాంఘిక వర్గాల సహజీవనం:

మా గ్రామంలో ఎన్నో వర్గాలు ఉన్నాయి ఇక మా ఊరి సామాజిక వర్గాల సహజీవనం విషయానికి వస్తే ఒకప్పుడు అగ్ర వర్గాల వారు అణగారిన వర్గాల వారితో చాలా దురుసుగా ప్రవర్తించేవారు. వారి పనులలో అన్ని అణగారిన వర్గాల వారు చేసే వారు. కానీ ఇప్పుడు కాలం మారింది మనుష్యులు నిరక్షరాస్యత నుండి అక్షరాస్యత లోనికి వచ్చారు. అప్పుడు చదువు లేకుండా దురుసు-గా ప్రవర్తించే తరంనుండి, అన్ని పనులు చేసే తరం నుండి తెలివిగా ఆలోచించే ఒకరు మరొకరిని గౌరవించే తరం వచ్చింది.

ప్రస్తుతం మా గ్రామంలో అగ్ర బలహీన వర్గాలు అనే భేదాలు చాలా తగ్గాయి. ఇక కుల మత భేదాలు మొత్తం కనుమరుగయ్యాయి. ఇప్పుడు అన్ని కులాల వారు, అన్ని వర్గాల వారు కలిసి మెలిసి గ్రామంలో నివసిస్తున్నారు.

ఆర్థిక అంశాలు:

* పంటలు: మా గ్రామంలో పత్తి, వరి, చెరుకు, పొగాకు, జొన్న, మొక్కజొన్న, కంది, ప్రొద్దుతిరుగుడు పూలు, వేరుశనగ, ఎన్నో రకాల కూరగాయలు మొదలైనవి పండిస్తారు.

* వృత్తులు: వడ్రంగి, నులక తాళ్ళు నేయడం, గీత కార్మికులు, చెప్పులు కుట్టేవారు.

ఒకప్పుడు ఈ వృత్తుల వారు అంతా మా ఊరిలో ఎక్కువగా కనబడేవారు. కాని ఇప్పుడు వారు అంతగా కనబడటం లేదు.

* విద్యుత్ సౌకర్యం లేని సమయంలో అప్పట్లో బావులలోని నీటిని తోడుకొని ఎద్దుల సహాయంతో వ్యవసాయం చేసేవారు.

* మా గ్రామంలో పాడి పంటలు, పశువుల పెంపకం చాలా బాగుంటుంది. పశువులలో ఆవులను, మేకలను ఎంతో ఆప్యాయంగా చూసుకొనేవారు. అప్పటికి కూడా వ్యవసాయానికి అవే తోడ్పడ్డాయి కాబట్టి వాటిని చాలా ఆప్యాయంగా చూసేవారు.

* పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం 2 సంవత్సరాల ముందు వచ్చింది.

* వీధి దీపాలు 50 ఏళ్ళ క్రింద నుంచే ఉన్నాయి.

* మా గ్రామంలో ఎన్నో తోటలు ఉన్నాయి అవి నిమ్మ, సపోట, మామిడి మొదలయినవి.

* మా గ్రామంలో చిరు వ్యాపారులు వ్యవసాయంలో ఉపయోగించే మందులు, పెస్టిసైడ్లు, కూరగాయలు మొదలయిన వ్యాపారులు ఉండేవారు ఇప్పటికీ ఉన్నారు.

* మా గ్రామంలో ఎన్నో వినోదాలు ఉన్నాయి. అవి

=> వీధి నాటకాలు

=> తోలు బొమ్మలాట

=> కోలాటం

=> సర్కసులు

మా గ్రామంలో మాత్రమే జరుపుకొనే ప్రత్యేక పండుగలు కొన్ని ఉన్నాయి.

* ఊర్ల దేవరలు - అనగా గ్రామదేవత

- వారు => అంకమ్మ

=> మారెమ్మ

## గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థ:

అప్పటి కాలంతో పోలిస్తే గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థ చాలా మెరుగు పడింది ఎన్నో ఎలక్ట్రిక్ పరికరాల వల్లన ఈ వ్యవస్థ ఇప్పు చాలా మెరుగు పడింది.



5. సాంస్కృతిక అంశాలు:

మా గ్రామంలో జాతరలు, ఆటపాటలు, ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుంటాయి. అందులో గ్రామదేవతల పూజలు, ఎద్దుల ఆటలు, పీర్ల పండుగ మొదలయినవి జరుపుకుంటారు. ఊరిలోని పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు.

అప్పుడు ఆ కార్యక్రమాలు జరిగే సమయంలో ఎంతో ఉల్లాస భరితమైన వాతావరణం ఏర్పడుతుంది. అప్పుడప్పుడు ఆటల సమయంలో ఏ చిన్న గొడవలు జరిగినా ఆ అవి సర్దుబాటుగా ఎక్కువ సేపు ఉండవు.

మా గ్రామానికి సమీపంలో ఉన్న మల్లికల్ మండలంలో సంవత్సరానికి ఒకసారి మల్లికల్ జాతర జరుగుతుంది. ఆ జాతరలో వస్తువులను బొమ్మలను అమ్మడానికి జనం ఎక్కడెక్కడి నుండో వస్తుంటారు. జాతరలో వారు తెచ్చుకున్న వస్తువులను అమ్మి వారి వారి జీవన శైలిని సాగిస్తుంటారు. ఎన్నో ఆ రకాలు అయిన పిండి వంటలు, చెరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయోపకరణాలు, బొమ్మలు

మొదలైనవి లాగిస్తారు. అక్కడ జరిగే సర్కస్
షోలు, రంగరాటాలు చూడటానికే వస్తు తెచ్చే
విషయాలు. పిల్లలు ఎంతో ఆనందంతో హృదయో-
ల్లాసంతో, మరియు పెద్దలు కూడా వారు
పెద్దవారని మరచి పిల్లలతో కలిసి ఎంతో
ఆనందంగా గడుపుతారు.

కవి పండితుల తాళపత్ర గ్రంథాలు:

మా గ్రామంలో కొన్ని వంద సంవ-
-త్సరాలుగా ఎటువంటి కవులూ లేరు. అంతక
ముందు ఉండేవారని వారి గురించిన సమాచారం
అలభ్యాలు అని మా తాతగారు వారి చిన్నప్పుడే
ఎటువంటి కవులను చూడలేదు అన్న వారి మాటలు
విన్నాక నాకు తెలిసింది.

ఇక తాళపత్ర గ్రంథాల విషయానికి
వస్తే వాటిని మా ఊరి గుడి పూజారులు ఎన్నో
సంవత్సరాలుగా వాటిని గుడిలోనే భద్రపరుస్తారట.

వాటిలో మన పూర్వీకులు మనకు ఉపయోగ
పడే భవిష్యత్తు కాలం గురించి అప్పట్లో వారు
ఆ సమస్యను ఎలా ఎదుర్కొన్నారో అన్న సంగతి
రాసారు. అలాగే కొంగొత్తాలు అందుబాటులో లేని
తాళపత్ర గ్రంథాల గురించి మా గుడి పూజారి గారు
పూర్వ విషయాలు, విశేషాలు అన్నీ ఉంటాయని చెప్పారు.

అక్షరాస్యత - నిరుద్యోగం:

మా గ్రామంలో పంటలు ఎక్కువగా పండుతాయి కాబట్టి అందరూ పొలం పనులు చేస్తూనే జీవనం సాగించేవారు. ఈ కాబట్టి అప్పట్లో అక్షరాస్యత అసలు ఉండేది కాదు. చదువు ఉన్న వారు చాలా తక్కువగా ఉండేవారు. కానీ కొంతకాలానికి మార్పు మొదలు అయ్యింది. ఇంక ఎంత కాలం ఈ కష్టం చేస్తూ బ్రతకడం అని ప్రజలు అనుకోనసాగారు. అందుకనే వారు చదువు కోక పోయినా వారి పిల్లలు వారి తరువాతి తరం వారు అయినా చదువుకోవాలనే వారి పిల్లలను పాఠశాలలకు, కళాశాలలకు పంపించారు.

మా గ్రామంలో ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి అంటే పొలం పనిలో ఆసక్తి ఉన్న వారు ఆ పొలం పని మిగిలిన వారంతా అక్షరాస్యతలు ఉన్నారు అయితే అక్షరాస్యతదే పైచెయ్యి. రోజులు గడుస్తూ ఉండగా అక్షరాస్యత పెరిగి నిరక్షరాస్యత తగ్గుతుంది అలాగే నిరుద్యోగులు కూడా తగ్గుముఖం పట్టారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇప్పుడు
మా ఊరిలో 24 గంటలు ఉ విద్యుత్ ఉంటుంది
రైతులకు పంటలు పండించు కోవడానికి భూములు
లేనందుకు అవసరమయ్యే రైతుబంధు పథకాలు ఎన్నో
వచ్చాయి. చదువుకోవాలి అనుకునే పేదలకు
స్కాలర్షిప్ రూపంలో డబ్బు సాయం అందజేస్తున్నారు.
పెద్ద అమ్మాయి పెళ్లి వయసు వచ్చాక వారి ముబారక్
కళ్యాణ లక్ష్మి మొదలైనవి అన్నీ అందుతున్నాయి
మా గ్రామ ప్రజలకు. గర్భిణీలకు వారికి కావలసిన
వస్తువులు అన్నీ ఒక కిట్ రూపంలో వస్తుంది.
ముసలి వారికి వారు వేరొకరి మీద ఆధారం
పడకుండా వారికోసం ఆసరా పెన్షన్ వస్తుంది

చదువు పైన ఆసక్తి గల విద్యార్థుల
కోసం వారి పేదరికం వారి చదువులకు అడ్డం
పడకూడదు అన్న సంకల్పంతో వారికి స్టడీలోన్స్
ఇస్తుంది. ఇటువంటి ఎన్నో పథకాలతో
తెలంగాణ ప్రజలను ముందుకు తీసుకెళ్తోంది
నేటి ప్రభుత్వం.